బీఈడీ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి:పీఎస్‌యు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైవీయూ పరిధిలోని బీఈడీ కళాశాల అక్రమాలపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. కడప నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో పిఎస్‌యు 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కటింగ్ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగివేమన యూనివర్సిటీ పరిధిలో 30 డిగ్రీ కళాశాలలో ఒక్కొక్క కాలేజీలో 200 అడ్మిషన్లు చూప్పున రెండు సంవత్సరాల విద్యార్థులు ఆరు వేలమంది చదువుతున్నారని వారు తెలిపారు. ఈ కళాశాలలో చేరిన విద్యార్థులకు తరగతిలో నిర్వహించకుండా విద్యార్థుల వద్ద నుంచి వేల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటూ ఉన్న యూనివర్సిటీ అధికారులు చూస్తూ ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన చోట కళాశాలలో నిర్వహించకుండా ఉన్న కళాశాలలకు వైవియూ అధికారులు ఎలా అనుమతించారు అని ప్రశ్నించారు. కళాశాలలకు రెన్యువల్ అనుమతి మంజూరు విషయంలో యూనివర్సిటీ సీడీసీ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతుందన్నారు. ఈ కళాశాలపై ఉన్నత విద్యా మండలి చైర్మన్ చొరవ చూపి వైవియు సిడిసి డిపార్ట్మెంట్‌ను ప్రక్షాళన చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బీఈడీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. అదేవిదంగా పెండింగ్లో వున్న ఫీజులు హాస్టల్ విద్యార్థుల యొక్క మెస్ చార్జీలు విడుదల చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేసారు. భవిష్యత్‌లో విద్యారంగ సమస్యలపై దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీఎస్‌యు నాయకులు గోపి, ఆర్‌వైఎఫ్ నాయకులు, నరసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో నిరుద్యోగులకు నట్టేట ముంచిన జగన్ ప్రభుత్వం

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నాలుగేళ్లలో నిరుద్యోగులను జగన్ ప్రభుత్వం నట్టేట ముంచిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అధికారంలోకి రాగానే 2.30లక్షల ఉద్యోగుల భర్తీ,ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి నిరోద్యోగులని నిలువునా మోసం చేశారన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్ లేక,రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక,స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నర్ధకంగా మారిందన్నారు. టిడిపి హయాంలో 2 సార్లు డిఎస్సి నిర్వహించి 18 వేల ఉద్యోగలిచ్చాం, కానీ ప్రతి ఏటా మెగా డిఎస్సి అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదు అన్నారు. కమీషన్ల కక్కుర్తితో 4 ఏళ్లుగా 17 లక్షల కోట్లు పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు బాబు నాయుడు ప్రతి నెల 6 లక్షల మంది నిరోద్యుగ యువతకు 2 వేల రూపాయలు నిరోద్యగా భృతి ఇస్తే, జగన్ రెడ్డి దాన్ని రద్దు చేసారని అన్నారు. 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్ర మెడలు వంచి సాధిస్తామన్న ప్రత్యేక హోదా ఏమైందని ప్రశ్నించారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే పరిశ్రమలు వస్తాయని నిరోద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు గడువును పెంచాలని వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : శనివారం కడప డీఈఓ రాఘవ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 12 1(సి) గడువు పెంచాలని వినతి పత్రం అందించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం ఉచిత విద్య అందించడానికి ప్రభుత్వ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 121 సి ప్రకారం 25శాతం సీట్లు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లల కొరకు ప్రైవేట్ అండ్ స్కూళ్లలో రిజర్వ్ చేయబడ్డాయన్నారు. తద్వారా వారికి అడ్మిషన్ ఉచితంగా అందనుందన్నారు. మార్చి 22, 2023 నుంచి ఏప్రిల్ 10, 2023 వరకు 5 నుంచి 6 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులు అర్హులని ఈ ప్రకటించిన నేపథ్యంలో సాంకేతిక కారణాలవల్ల ఇంకా సామాన్య పేద ప్రజలకు అర్థం కాని పరిస్థితుల్లో ఉందని కావున గడువు పెంచాలని కోరారు. అదే విధంగా విద్యా సంవత్సరం మొదటి నాటికి ఐదు లేదా ఆరు సంవత్సరాలు పడుతున్న విద్యార్థులు ఒకటవ తరగతి ఉన్న నేపథ్యంలో దరఖాస్తుకు ఏప్రిల్ లో మాత్రమే ఇవ్వడం వల్ల ఆన్‌లైన్ స్వీకరించడం లేదని కావున ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య హక్కు అమలుకు సంబందించి ఈ విద్య సంవత్సరం నుండి ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య హక్కు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్య హక్కు అమలుకు గడువు తేదీ పెంచాలని అదేవిధంగా నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు కూడా తల్లిదండ్రులు ఏ ప్రాంతంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఆ పరిధిలోని కిలోమీటర్ లేదా మూడు కిలోమీటర్ల పాఠశాలలో సీట్లు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తద్వారా సామాజిక న్యాయం విద్యార్థులందరికీ జరుగుతుందని కోరారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు శివశంకర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకులపై దాడి అమానుషం

బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమరావతి రైతుల న్యాయమైన పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ మరియు బీజేపీ నాయకులపై వైకాపా గూండాలు దాడి చేయడం అమానుషం అని బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. బీజేపీ నాయకులపై దాడికి నిరసనగా గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ టీబీ రోడ్డులోని బీజేపీ కార్యాలయం నుండి బయలుదేరి రాజీవ్‌సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ చేరుకొని తిరిగి ఎమ్మార్వో కార్యాలయం వరకు చేరుకొని తహసీల్దార్ నజీర్‌ఆహ్మద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ అమరావతి రాజధాని అంటూ రైతులు చేస్తున్న పోరాటం శుక్రవారం 1200రోజులు కావడంతో రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి సంఘీభావం ప్రకటించి అమరావతే రాజధాని అని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా తెలియజేసిందని ఈ విశయాన్ని అక్కడి రైతులకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి మూసాన్ని పోరాటం చేస్తున్న ఐతులకు వివరించి, భూములిచ్చిన రైతులకు జగన్ సర్కారు న్యాయం చేయకపోవడం దారుణం అన్నారు. న్యాయ పోరాటం చేస్తున్న రైతులు కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే దేశానికి వెన్నెముక అని అలాంటి రైతులు ఉసురు కొట్టుకొని జగన్ సర్కారుకు తీవ్ర పరిణామాలు తప్పదని హెచ్చరించారు. బీజేపీ నాయకులపై దాడి చేస్తుంటే పోలీసులు సైతం వైకాపా గూండాలను నిలువరించలేక పోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ నాయకులపై దాడి చేసి వారి వాహణాలను సైతం ధ్వసంచేయడం చూస్తుంటే ఈ ఘటన పక్కా ప్రణాళికతో జరిగి ఉంటుందని ఈ ఘటన పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి స్పందించకపోవడం చూస్తుంటే రాష్ట్రంలో వైసీపీ గూండాలకు పెంచి పోషిస్తున్నారనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. గూండాలతో, రౌడీయిజంతో పోలీసులను అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలన చేయాలనుకుంటే భవిశ్యత్తులో హిట్లర్ లాగా మట్టి కరుచుకుపోతారని హెచ్చరించారు. బీజేపీ నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం, ప్రసాద్, శరత్‌బాబు, రామసుబ్బయ్య, శివకుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. 'సోహం' భావం కలిగిన భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, ఎస్ఇ ఎలక్ట్రికల్స్ వెంకటేశ్వర్లు, ఏఈఓ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

అచ్చన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

డీహెచ్‌పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల హెచ్చరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అచ్చన్న హత్య వెనకాల ఉన్నత స్థాయి అధికారులు రాష్ట్రస్థాయి అధికారుల హస్తం ఉన్నందువల్ల సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కానగల మునయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా పశుసంవర్ధక శాఖ, పాలీ క్లినిక్ డి.డిగా పనిచేస్తున్న డా.సి. అచ్చన్న 2023 మార్చి 12వ తేదీన కడప నగరం, సిఎస్‌ఐ చర్చి వద్ద కిడ్నాప్ అయ్యి 24వ తేదీన అన్నమయ్య జిల్లా రామాపురం, గువ్వల చెరువు ఘాట్‌లో అచ్చన్న మృతదేహాన్ని అన్నమయ్య జిల్లా పోలీసులు గుర్తించడం ఇందులో పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న డాక్టర్ సుభాష్ చంద్రబోస్‌తో పాటు మరో ఇద్దరు హత్య చేసినట్లు వారే స్వయంగా వీఆర్వో వద్ద లొంగిపోయినట్లు వీఆర్వో పోలీసులకు అప్పజెప్పినట్లు పోలీసులు కోర్టు ముందు పరచడం పట్ల, పోలీసులు కోర్టులో విచారణ పిటిషన్ దాఖలు చేయకపోవడం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని, పోలీసుల విచారణ ద్వారా అసలు దోషులు రక్షించబడి కేసు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని వారు వ్యక్తం చేశారు. కడప జిల్లా పశుసంవర్ధక శాఖ, పాలీ క్లినిక్‌లో డి.డిగా పనిచేస్తున్న డా.సి అచ్చన్నను గత ఆరు మాసాలుగా తన వద్ద విధులు నిర్వహిస్తున్న ఏ.డిలు డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా.శుభాష్ చంద్రబోస్‌లు విధులు సక్రమంగా నిర్వహించకుండా తన ఆదేశాలు పాటించకుండా తిరిగి తననే ఇబ్బందులకు గురిచేస్తూ, వివక్షత చూపుతూ, మానసికంగా ఇబ్బంది పెడుతూ, బెదిరింపులకు దిగుతున్నారని, భహిరంగ ప్రకటనలు చేస్తున్నారని వీరిపై జిల్లా కలెక్టరు, ఎస్.పికి ఫిర్యాదుతో పాటు సరెండర్ చేస్తూ తీసుకున్న నిర్ణయంపై పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ తిరిగి డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్‌లను యధాస్థానాల్లో కొనసాగేందుకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు డా.సి అచ్చెన్నను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఉన్నత స్థాయి అధికారులకు, పోలీసులకు విన్నవించినా ఫలితంలేక పోగా జిల్లా కలెక్టర్ తండ్రి ప్రసాద్ రాజుపై గతంలో ఫిర్యాదును మనసులో పెట్టుకుని డా.శ్రీధర్ లింగారెడ్డి, డా.సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా.శుభాష్ చంద్రబోస్లు ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ను విచారణ అధికారిగా నియమిస్తూ ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర హైకోర్టులో ర్రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు డా.సి అచ్చన్న యదాస్థానంలో అతని సేవలు కొనసాగేందుకు ఆర్డర్ మంజూరు చేసినట్లు సమాచారం. అచ్చన్న కిడ్నాప్ అయిన రెండు రోజులకు అచ్చన్నను త్రీమెన్ కమిటీ సిఫారసు మేరకు సస్పెండ్ చేసి అదేశాఖలో పనిచేస్తున్న డా.శారదమ్మను ఎఫ్‌ఎసి డి.డిగా నియమిస్తూ ఆదేశాలు రావడం. డా.సి.అచ్చన్న తన విధి నిర్వహణలో ఎదురయిన వివక్షత, బెదిరింపులు, మానసిక వత్తిడి, క్రిందిస్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోగా తననే ఇబ్బంది పెట్టడంపై అనేక పర్యాయాలు శాఖాపరంగా ఉన్నతస్థాయి అధికారులకు, జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినా పరిష్కరించకపోగా తననే ఇబ్బంది పెట్టినట్లు ఉన్నత స్థాయి అధికారుల వైఫల్యం స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. డా.సి అచ్చన్న 2023 మార్చి 12వ తేదిన కిడ్నాప్‌కు గురయ్యాడని తన కుమారుడు 14వ తేదీన తన తండ్రిని ఇబ్బంది పెట్టిన డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్ తో పాటు ఉన్నత స్థాయి అధికారి కలిసి కడ్నాప్ చేసి ఉండవచ్చు అని కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే అందులో ఉన్నతస్థాయి అధికారి పేరు తొలగిస్తేనే కేసు నమోదు చేస్తానని చెప్పి కొట్టేయించి ఫిర్యాదు తీసుకున్నట్లు, ఫిర్యాదుపై కిడ్నాప్ కేసుకు బదులు కన్పించలేదు అన్న కేసు నమోదు చేసినప్పటికీ అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించకుండా నిర్లక్ష్యం చేసిన కడప వన్ టౌన్ సిఐ నాగరాజును తక్షణం సస్పెండ్ డిమాండ్ చేశారు. కిడ్నాప్ అయిన 12రోజులకు అన్నమయ్య జిల్లా పోలీసులకు దొరికిన శవాన్ని కుటుంబ సభ్యుల పర్యవేక్షణ లేకుండానే పోస్టుమార్టం చేయడం దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో రావడం 2023 మార్చి 26వ తేదీన కడప పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతృత్వంలో ఆందోళన చేయడం వల్ల మార్చి 27వ తేదీన డా.సి అచ్చన్నను ఆదేశాఖలో పనిచేస్తున్న అనుమానితులో ఒకరయిన డా. సుభాష్ చంద్రబోస్‌తో పాటు మరో ఇద్దరు కలిసి పక్కాప్లాన్తో చంపినట్లు వారే ఒప్పుకున్నారని జిల్లా ఎస్.పి ముద్దాయిలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అనుమానితులు డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్లతో పాటు ఉన్నత స్థాయి అధికారుల పాత్ర, జిల్లా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవుతుంది. కేసులో రాజకీయ వత్తిళ్ళకు అధికారులు అసలు దోషులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. కావున పోలీసు అధికారులతో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అందుకోసం ఈనెల 8వ తేదీన కడప అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేయాలని అప్పటికి స్పందించకపోతే నిరవధిక రాష్ట్రవ్యాప్త పోరాటానికి సమాయత్తం కానున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, అవ్వారు మల్లికార్జున, జేవి రమణ, సంగటి మనోహర్, అంబేద్కర్ మిషన్ మరియు ప్రముఖ న్యాయవాది సంపత్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమూరి బాలదాసు, కొండా సుబ్బయ్య, సిపిఎం పార్టీ నాయకులు అన్వేష్, ఓబులేష్ . రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రసాద్, దళిత మిత్రా సంఘం కైపు రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ వెటర్నరీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ, పవన్, బీఎస్పీ గుర్రప్ప, హేతువాద సంఘం నాయకులు సిఆర్‌వి ప్రసాద్, ఆర్‌సిపి ప్రసాద్, తస్లీమా, ఎమ్మార్పీఎస్ నాయకులు మత్తయ్య వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిన్న సుబ్బయ్య యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీనివాసులు లోక్ సత్తా పార్టీ శ్రీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జకరయ్య, ఎస్‌పి సత్తార్, అయ్యవారయ్య, జర్నలిస్టు ఆంజనేయులు, పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీ వెంకటేశ్వర్లు, షేక్ అమీన్ పీర్, ఐటీడీపీ నాయకులు దేవా, సిపిఐ జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, పి.చంద్రశేఖర్, బాదుల్లా, గంగాసురేష్, దస్తగిరి, పడిగే వెంకటరమణ, పెంచలయ్య, బాబు, బ్రహ్మం, నాగేశ్వరరావు, విద్యార్థి నాయకులు వలరాజు ఎస్కే మోహిద్దీన్, జయన్న, పకీరప్ప కొండయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరస్థితిలో భారతదేశ ప్రజాస్వామ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ వ్యతిరేక విధానాలతో భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో ఉన్మాద ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఉన్మాద మనస్తత్వం కలిగిన ఒక ప్రభుత్వాన్ని మనం ఎదుర్కొంటున్నామని వాపోయారు. మన దేశ అప్పులు లక్షల కోట్లు పెరుగుతుంటే అదానీ ఆస్తులు మాత్రం భారీగా పెరుగుతున్నాయన్నారు. అదానీని ప్రశ్నిస్తే దేశద్రోహం కింద పరిగణిస్తున్నారని, ఒక పెద్ద అవినీతిపరుడిని ప్రశ్నిస్తే దేశ ద్రోహం అవుతుందా అని ప్రశ్నించారు. భారతదేశం అప్పుల్లో కురుకుపోతుంటే అదానీ ఆదాయం మాత్రం నాలుగింతలు పెరుగుతుందన్నారు. అక్రమార్జన చేస్తున్న అదానీ ద్వారా మోడీకి వాటా అందుతుందని ఆయన ఆరోపించారు. దేశంలో వారు చేస్తున్న అవినీతిని ప్రశ్నించడానికి సిద్దమైన రాహుల్ ని వేధింపులకు గురిచేయడం శోచనీయమన్నారు. మోడీ అదాని చేసే అవినీతిని ప్రశ్నించిన ఎంపీ రాహుల్ గాంధీపైన దేశద్రోహం నింద మోపడం సమంజసంకాదన్నారు. ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ ప్రసంగ పాఠాన్ని పార్లమెంటు స్పీచ్ నుంచి తొలగించడం ఎంపీకి కేటాయించిన ఇల్లు కూడా ఖాళీ చేయాలని ఆదేశించడం చూస్తుంటే ఇది ఎంత అప్రజాస్వామికమైన చర్యో అవగతమవుతుందన్నారు.

ఏపీ స్పందించకపోవడం సిగ్గుచేటు

గత ఇరవై ఏళ్లుగా ఎంపీగా కొనసాగుతున్న సీనియర్ పార్లమెంటు సభ్యులు రాహుల్ పై అనర్హత వేటు వేస్తే ఏ పి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటని కేవీపీ అన్నారు. ప్రజాస్వామ్యం పై ఇంత దారుణంగా దాడి జరుగుతున్నా ఏ.పి.నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. అందుకు వైసీపీకి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అందువల్లే వారు బీజేపీని ప్రశ్నించలేకపోతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి జరిగే నష్టం ప్రజాస్వామ్య పై జరిగే దాడిగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుతం దేశం ప్రమాదంలో ఉందని దాన్ని రక్షించు కావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలో ఫాసిస్ట్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అరాచకాలను ఏపీ మినహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నిస్తున్నాయని చెప్పారు.

కరపత్రాలు ఆవిష్కరించిన దర్గా కమిటీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక దర్గా -ఏ- గఫారియా ఉరుసు ఉత్సవాల కరపత్రాలను దర్గా ముతవల్లి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు. కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం సోదరులు ఐక్యమత్యంగా జరుపుకునే 103 వ ఉరుసు ఉత్సవాలు నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలు ఏప్రిల్ 8వ తేదీతో ముగియనున్నాయి. అన్నారు ఈ సందర్భంగా పీఠాధిపతి సోదరుడు ఇస్మాయిల్ సాహెబ్, రాష్ట్ర ఉద్యానవన శాఖ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి, స్టేట్ డైరెక్టర్ రజినీకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ బాబుల్. మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, జావేద్ భాయ్. నగర కో-ఆపరేటివ్ సభ్యుడు పైజుల్ ఇర్ఫాన్ భాష. ఖాద్రీ, నారపరెడ్డిలు మాట్లాడుతూ ఏప్రిల్ 5 బుధవారం నశాన్. 6 వ గురువారం గంధము. 7వ శుక్రవారం ఉరుసు. 8వ శనివారం తహలీల్ నిర్వహిస్తారని తెలిపారు అంతకుముందే జరగాల ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తమకు తోచినంత పేదలకు దానధర్మం చేయడం జరుగుతూ ఉంటుందని అందులో భాగంగానే 34 వ డివిజన్ ఇంచార్జ్ ఎస్.అలీ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరిగే రంజాన్ పండగ వేడుకల కోసం ప్రతి సంవత్సరం లాగా 34వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు, వాలంటీర్లకు డివిజన్ పేద ప్రజలకు బట్టలు నగదు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అందరూ కలసి మెలసి పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో ఇలాంటి దానధర్మాలు చేయడం జరుగుతుందన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం బట్టి శ్రద్ధలతో తను సంపాదన నుండి కొంత మొత్తాన్ని పేదలకు దానధర్మం చేయడం మంచిదని తెలిపారు.

ప్రతిపక్ష నేతలపై దాడి అమానుషం

టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి వికాస్ హరి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అమరావతిలో బిజెపి నేతలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రతిపక్ష నేతలపై దాడికి పాల్పడడం దుర్మార్గమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి పేర్కొన్నారు. కడప నగరంలోని తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని ఎప్పటికీ అమరావతేనని, దీనిని కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్ సాక్షిగా మంత్రులు ఈ విషయాన్ని ధ్రువపరిచారన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉండే ప్రతి పౌరుడు అమరావతి రాజధానిగా కోరుకుంటున్నారని, ఈ సందర్భంగా అమరావతి రైతులు 1200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్దండ రాయుని పాలెంలో నిర్వహించిన సభకు వచ్చిన బిజెపి అగ్ర నాయకులు, అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని పునరుద్ఘటించడంతో అది నచ్చని వైసీపీ నాయకులు మూడు రాజధానులను మద్దతుదారుల ముసుగులో ముగించుకొని తిరిగి వెళుతున్న ప్రతిపక్ష నాయకులపై వైసిపి అల్లరి మూకలు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, తమ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాభిష్టం మేరకు వారి ప్రసంగిస్తారని అది నచ్చక దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 44 డివిజన్ ఇంచార్జ్ కాజా పీర్, 22 డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు 46వ డివిజన్ ఇంచార్జ్ భరత్ కుమార్, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై బిజెపి నాయకుల విమర్శలు దారుణం

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై బిజెపి నేతలు సత్యకుమార్, ఆదినారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని రైతుల ఉద్యమం 1200 రోజులకు చేరిన సందర్భంగా వారు అమరావతిలో రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత అన్యాయం అన్నారు. 260 మంది రైతులను రైతులు బలి తీసుకున్నారని మాట్లాడడం సరికాదు అన్నారు. ఇప్పటికైనా వారు ఇలాంటి నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.

నేటి నుంచి అంకాలమ్మ తిరుణాల

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరులో శ్రీ మహంకాళి అంకాలమ్మ దేవి తిరునాల మహా త్సవాన్ని శనివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు అంకా అమ్మ సేవా సంఘం వారు తెలిపారు. శనివారం రాత్రి మండల కేంద్రం లోని గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించి.ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, రాత్రి 7 గంటలకు ఉయ్యాల సేవ, అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు. 8 గంటలకు శ్రీ సాసవల చిన్నమ్మ కథ చెప్తారు. ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అలంక రణలు చేస్తారు. అనంతరం కుంకుమ బండ్లు, అమ్మవారికి బోనాల సమర్పణ నిర్వహిస్తారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఏర్పా టు చేస్తారు. సోమవారం సాయంత్రం 6 గంట లకు కొర్లబండి తిరిగే కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) వార్షికోత్సవ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కొందరు విద్యార్థినీలు వివిధ వేషధారణల్లో పాల్గొని ఆకట్టుకోగా మరికొందరు డ్యాన్స్‌లు, నృత్యాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకున్నప్పుడే వారి తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.36వేల 700కోట్ల వ్యాపార లావాదేవీలు

అప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 2022-23 ఆర్థిక సంవత్సరం ఆంధ్రప్రదేష్ రాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రూ.36వేల 700కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగాయని ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాజారాం రెడ్డి పేర్కొన్నారు. ఆప్కాబ్ ఆధ్వర్యంలో జరిగిన వ్యాపార లావాదేవీలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క డీసీసీ బ్యాంక్ అధ్యక్షులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులకు, పనిచేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది కూడ అంతకంటే మెరుగైన వ్యాపార లావాదేవీలు సాధించేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా రామాలయం వెనుకభాగాన ఉన్న జర్మనీ షెడ్డులో రామభక్తులకు బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు నిరంతరంగా అన్నప్రసాదం ఏర్పాటు చేస్తామని ఒంటిమిట్ట మండల సర్పంచ్‌లు గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్‌రెడ్డి, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, సాలాబాద్ సర్పంచ్ అబ్బులు అన్నారు. శ్రీరామనవమి మూడవరోజైన శనివారం రామభక్తులందరికీ 10 గంటల నుంచి అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి కడప జిల్లా నుంచి అన్నమయ్య జిల్లా నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారనే ఉద్దేశ్యంతో అన్నప్రసాదం ఏర్పాటు చేశామని ఇది దైవసంకల్పంగా మేము కొనసాగిస్తున్నామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు అయిపోయేంత వరకు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతరంగా అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు పాలెం రవిశంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, రామభక్తులు పాల్గొన్నారు.

పనివేళల మార్పు సర్క్యులర్ ఉపసంహరించాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఆర్టీపీపీ అకౌంట్ సెక్షన్‌లో పనిచేస్తున్న సిబ్బంది సంబంధించి తాజాగా విడుదల చేసిన పనివేళల మార్పు సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పరిశ్రమలో రెండోరోజు ధర్నా నిర్వహించారు. ఏపీఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య మాట్లాడుతూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కి పనివేళల్లో మార్పులు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ నాయకులు రమణయ్య, 129 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బిరెడ్డి, 1104 కృష్ణయ్య, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాను మాధవరావు, హెచ్155 నారబోయిన శ్రీనివాసులు, తెలుగునాడు పక్షాన నరసింహులు, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్

విశాలాంధ్ర-కడప రూరల్ : విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ 700 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం పట్టించుకో కుండా ప్రవేటికరణ సిద్ధపడడం పట్ల కార్పొరేట్.. సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్ ఆరోపించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 700 రోజులు ఉద్యమం సందర్భంగా ఏఐటీయుసీ, సీఐటీయూ రాష్ట్ర సమితిలు పిలుపుమేరకు ఏఐటీయూసీ, సీఐటీయూ కడప నగర సమితిలు ఆధ్వర్యంలో శనివారం స్థానిక కడప నగరంలోని కడప సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ దేశానికి కాపలాదారుగా వుంటాను, దేశ సంపద వృద్ధి చేస్తానంటూ ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ దేశసంపదను తెగనమ్ముతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారన్నారు. నరేంద్రమోడీ 8 ఏళ్ల పాలనలో తెగనమ్ముతున్నాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఉద్యమాలు కొనసాగడంతో పోస్కో కంపెనీ వెనకడుగు వేస్తున్నదని, దీంతో కేంద్ర ప్రభుత్వం టాటా స్టీల్‌ను ముందుకు తీసుకు రావడంపై కార్మిక వర్గం తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చుతోందని విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే ఉంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా తీర్మానించినా, రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయపార్టీలు కార్మిక, విద్యార్థి, యువజన సంఘాలు ఉద్యమాలు చేస్తునప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందామని ప్రజలకు కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి. ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ కేసి బాధుల్లా. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె, మద్దిలేటి, సీఐటీయూ కడప నగర ప్రధాన కార్యదర్శి పీవీ.సుబ్బయ్య. సిడబ్ల్యుసి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సి.సుబ్రమణ్యం. ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ చంద్రశేఖర్, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు విజయభాస్కర్, గోపి, కేశవులు, ఉదయ్, నారాయణ, గంజికుంట నాగరాజు, సుబ్బరాయుడు, ఆంజనేయులు, ఈశ్వరయ్య, నాగిరెడ్డి, రైతు సంఘం నాయకుడు మనోహర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

అలరించిన బండలాగుడు పోటీలు

ఆకట్టుకున్న బొగ్గుల రాము ఎడ్ల ప్రదర్శన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శ్రీఏరువాక గంగమ్మ జాతర (ఆవులపబ్బం) మహెూత్సవ నేపధ్యంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఒంగోలు జాతి వృషభరాజములచే నిర్వహించిన బండలాగుడు పోటీలు ఈ ప్రాంత ప్రజలను ఆకట్టుకున్నాయి. వేలాది మంది పోటీలను తిలకించేందుకు ఉత్సాహం చూపారు. నిర్వాహకులు పోటీలకు అవసరమైన ఏర్పాట్లను చేశారు. వివిధ ప్రాంతాల నుండి 20జతల ఎద్దు పోటీలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పురపాలికకు చెందిన బొగ్గుల రామ ఓబుల్‌రెడ్డి (రాము)కు చెందిన ఎద్దుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. పోటీలలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు మొదటి బహుమతిగా రూ.50వేలను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్.సుభాష్‌రెడ్డి సోదరులు, రెండో బహుమతి రూ.40వేలను ఐటిసి పెట్రోల్ బంకు యజమాని జయశంకర్‌రెడ్డి, మూడో బహుమతి రూ.30వేలు పవన్‌కుమార్ ట్రాన్స్‌పోర్టు యజమాని జక్కు వాసుదేవరెడ్డి, లక్ష్మీ ట్రాన్స్‌పోర్టు యజమాని ఎస్.వి.రమణారెడ్డి కలిపి అందజేశారు. అలాగే నాలుగవ బహుమతి కింద రూ.25వేలను కల్లూరు ఓబుల్‌రెడ్డి (కెఓఆర్) కుమారులు చంద్ర ఓబుల్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఐదవ బహుమతి రూ.20వేలను కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి, ఆరవ బహుమతి రూ.15వేలను మూలె సురేంద్రారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, కె.రామలింగారెడ్డి, ఏడవ బహుమతి రూ.10వేలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి అందజేశారు. ప్రోత్సాహక బహుమతుల కింద మిగిలిన ఎడ్ల యజమానులకు కూడా దాతల సహకారంతో కొంత నగదు అందజేశారు. కాగా పోటీలలో పాల్గొన్న ఎడ్ల యజమానులకు ప్రొద్దుటూరుకు చెందిన శ్రీలావణ్య సిల్క్ షోరూమ్ నిర్వాహకులు గోసంగి వెంకటసుబ్బారెడ్డి, చప్పిడి భాస్కర్‌రెడ్డి, చెమికల రమేష్‌రెడ్డి, పట్టుచీరలను అందజేయగా నడిఊరుకు చెందిన రామాలయ వినాయక ఉత్సవ కమిటీ గోల్డ్ మెడల్స్‌ను బహూకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యత సాధించి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని అనంతపురం జెఎన్‌టియు వైస్ చాన్సులర్ రంగజనార్ధన్ అన్నారు. స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన 17వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో నైపుణ్యత సాధించిన వారికి ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందన్నారు. ప్రిన్సిపల్ వసుంధర మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించడం ద్వారా ఎంతటి స్థాయినైనా సాధించవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే సాంకేతికపరమైన మార్పులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలు నేర్చుకుంటూ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థి యూనియన్ కో ఆర్డినేటరు కె రవీంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి తేదేపాతోనే సాధ్యం : ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అంధ్రప్రదేశ్‌గా మార్చిందని, రాష్ట్రాభివృద్ధి జరిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దస్తగిరిపేటలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్దపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్టర్ రఫీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, మేరువా మూర్తి, తమ్మిశెట్టి సురేంద్ర, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కుటుంబసభ్యుల సహకారంతో చల్లా రాజగోపాల్ అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తన తండ్రి జ్ఞాపకార్థం, ఆయన ఆశయం, కుటుంబసభ్యుల సహకారంతో ప్రతి వారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలన్నదే మా తండ్రి శివరామయ్య ఆశయం అని ఎన్నో సంధర్భాలలో మాకు చెప్పుండేవారని అన్నారు. పది మందికి సాయం చేయడం చిరస్థాయిగా గుర్తుండిపోయే సేవ కార్యక్రమాలకు మా తండ్రిఆదర్శం అన్నారు. అన్నదాన కార్యక్రమాలతో పాటు పేద విధ్యార్థుల విధ్యాభివృద్ధికి, పేదల సామూహిక వివాహాలకు తమ కుటుంబసభ్యుల సహకారంతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవలన్నారు. మానవ సేవయే మాధవ సేవ అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపల్లి రమణ, చల్లా రవి, శ్రీనివాసులు, రామచంద్రారాజు పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోని ఆశ్రమంలో ఆశ్రమ వాసులకు శనివారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పులివెందులకు చెందిన స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. అంతకు మునుపు పులివెందుల రక్తనిధి కేంద్రంలో సిబ్బంది ఆధ్వర్యంలో రాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా పుట్టినరోజున ఏదో కొంత సేవ చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.

హత్య కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

వివాహం చేసుకోమని ఒత్తిడి చెయ్యడంతోనే పథకం ప్రకారమే హత్య -అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుని అరెస్ట్

విశాలాంధ్ర-సిద్ధవటం : తనను వివాహం చేసుకోమని ఒత్తిడి చెయ్యడంతోనే రాటాల జ్యోత్స్నను (31) పథకం ప్రకారమే హత్య చేసినట్లు నిందితుడు వాకపల్లి సంతోష్ కుమార్ అంగీకరించినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం హత్య కేసు వివరాలను ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు వెల్లడించారు. ఆయన కథనం మేరకు వివరాలిలావున్నాయి. వాకపల్లి సంతోష్ కుమార్ అనునతనికి ఫేస్బుక్ ద్వారా రాటాల జ్యోత్స్న అను వివాహితను పరిచయం ఏర్పడిందన్నారు. పరిచయం ఏర్పడినప్పటి నుంచి వారు సోషల్ మీడియా ద్వారా చాటింగ్ చేసుకుంటూ అప్పుడప్పుడు ఫోన్ కాల్స్ మాట్లాడుకునేవారన్నారు. ఒకరినొకరు ప్రేమించుకునే వారని ఆమె అతన్ని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ ఉండేదన్నారు. అందుకు అతను ఆమెను చంపడము మేలనుకున్నాడన్నారు. అతను ముందుగా వేసుకున్న పథకము ప్రకారం ఆమెను కడపకు రప్పించి తన స్కూటీలో ఎక్కించుకుని తీసుకొని అతని ఇంటికి వెళ్లి తెల్లవారుజామున సుమారు 3 నుండి 4 గంటల సమయంలో ఒక్కసారిగా నిద్రపోతున్న ఆమె మెడకు మంచానికి అల్లే నవార్ తాడును బలంగా ఆమె గొంతుకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపాడన్నారు. మృతురాలిని ఒక తెల్లని సూపర్ సంచిలో పెట్టి మరల దానిపై దుప్పటితో కట్టుకుని తన స్కూటీలో తీసుకెళ్లి అతని ఇంటికి దగ్గరలో ఉన్న పాడుబడిన బావిలో పడేశారన్నారు. మార్చి 8వ తేదీన తన మేనకోడలు రాటాల జ్యోత్స్న కనబడుట లేదని చంద్రమౌళి ఫిర్యాదు మేరకు సిద్ధవటం పోలీసు స్టేషన్ నందు ఉమన్ మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా మార్చి 25వ తేదీ సిద్దవటం మండలంలోని చాముండేశ్వరిపేట సమీపంలోని సెయింట్ ఆంథోని స్కూల్ ప్రక్కన ఉన్న పాడుబడిన గిలకబావిలో గుర్తు తెలియని ఆడ

శవము ఉందని సమాచారం రావడంతో ఆమె బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు మృతురాలి మేనమామ శవాన్ని చూసి గుర్తుపట్టారన్నారు. దీంతో మిస్సింగ్ కేసును మర్డర్ కేసుగా ఆల్టర్ చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. పోలీసుల సమిష్టి కృషి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై తులసి నాగ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు, పోలీసులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ప్రశంస

పోలీసుల సమిష్టి కృషి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని 24 గంటలు శ్రమించి అరెస్ట్ చేసి హత్య కేసును చేదించడంలో ప్రత్యేకంగా చొరవ చూపిన కడప సబ్ డివిజన్ అధికారి బి. వెంకట శివారెడ్డి, ఒంటిమిట్ట సీఐ ఆర్. పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పి. తులసి నాగ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్-338, 1104, పోలీసు కానిస్టేబుళ్లు -887,2524, 2717, 2712 మరియు హెూం గార్డ్ -125 లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

పత్తిసాగుపై రైతన్నల దృష్టి

విశాలాంధ్ర-తొండూరు: సమయం సందర్భంగా కలిసి రావడంతో రైతన్నలు పత్తిసాగుపై దృష్టి సారించారు. ఏటా వేసవి ఆరంభంలో పత్తిసాగు చేయడం అన్నదాతలకు పరిపాటి. వేరుశనగ, పప్పుశనగ తర్వాత పత్తి ప్రధాన పంటగా సాగు చేస్తారు. ప్రకృతి అనుకూలిస్తే రైతన్నల దశ తిరుగుతుంది. లేదంటే కష్టాలు, కన్నీళ్లు భరించాల్సి వసుతందని రైతులు చెబుతున్నారు. ప్రతి ఏటా ఉగాది పండుగ దాటిన తర్వాత పత్తిపంటసాగుపై మొగ్గుచూపుతారు. ఉగాది తర్వాత వచ్చే మొలకల పౌర్ణమినాటికి మొలక దశలో ఉంటుంది. ఇప్పుడు పత్తికి సమయం కూడా ఆసన్నమైంది. సాధారణంగా ఎకరాలకు మూడూ ప్యాకెట్ల విత్తనాలు ఉపయోగిస్తారు. ప్యాకెట్ ధర రూ.800లు ఉన్నట్లు రైతులు వెల్లడించారు. నాలుగైదేళ్లుగా కృష్ణాజలాలు అందుబాటులో ఉండటంతో సాగు విస్తీర్ణం కూడా ఏటా పెరుగుతూనే వస్తోంది. ఎకరా పత్తిసాగు చేయాలంటే మొత్తం రూ.50నుంచిరూ.60వేలు దాకా ఖర్చు వస్తుందని రైతులు చెబుతున్నారు. వారానికి ఒకసారి నీరు అందించాల్సి ఉందన్నారు. పైరు మధ్యలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు కూడా చేపట్టాల్సి వస్తుందని రైతులు వెల్లడించారు. దీర్ఘకాలిక పంట కావడంతో పూర్తి దిగుబడి ఇళ్ల చేరాలంటే ఐదు నెలల వ్యవధి పడుతుందని రైతులు చెబుతున్నారు. ప్రకృతి అనుకూలిస్తే ఎకరాకు 12 నుంచి 15క్వింటాళ్ల పత్తి దిగుబడి చేతికందుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం క్వింటా ధర రూ.8వేల నుంచి రూ.10వేల వరకు పలుకుతోందని అన్నదాతలు సూచనప్రాయంగా వెల్లడించారు. పత్తి ద్వారా వచ్చే ఆదాయం తదుపరి పంటలకు ఉపయోగపడుతుందని రైతులు పేర్కొన్నారు. వీటికి తోడు ప్రభుత్వం కూడా తగు సాయం అందించే అన్ని విధాలా గట్టెక్కుతామని వారు ఆశిస్తున్నారు. ఏది ఏమైనా సర్వశక్తులు ఎదురొడ్డి పత్తిసాగుకు అడుగిడుతున్న అన్నదాతకు ప్రకృతి అన్ని విధాలా సహకరించాలని ఆశిద్దాం.

జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సభ భవనం నందున శనివారం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ చెందిన అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారి మాట్లాడుతూ ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కేంద్రం నుంచి వచ్చిన బృందం శిక్షణతో పాటు అవగాహన సదస్సుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శేషాచలపతి, ఇన్స్పెక్టర్ నరేంద్ర, డిప్యూటీ తాహసిల్దార్ ఇస్మాయిల్, ఏఎస్ఐలు, ఫైర్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి చిద్విలాసం



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, ఏఈఓ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

కెఫే ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా

విశాలాంధ్ర -కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని రైల్వే గేటు దగ్గర మిస్టర్ చాయ్ కెఫే ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. నగరానికి చెందిన శూలం ప్రభాకర్ తనయుడు నరేష్ వారి ఆహ్వానం మేరకు కెఫె ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిన దిన వ్యాపార అభివృద్ధి చెందాలని ఆయన మనసారా కోరారు. అంతకుముందే దుకాణ యజమాని ప్రభాకర్, నరేష్‌లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డిని శాలవాలు పూలదండరాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, రైతు సంఘం అధ్యక్షుడు చాపాడు, ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, నబి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారి కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ డాక్టర్ నూరి పర్వీన్ తెలిపారు. నగరంలోని అమీన్ పీరా దర్గా పోయే దారిలో ఉన్న పెద్ద నీళ్ల ట్యాంకు దగ్గర నూరిస్ హాస్పిటల్ నందు ఈనెల 2వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. దీర్ఘకాలికమైన లింఫెడేమా, లెగ్ అల్సర్, వేరి కోస్ వెయిన్, గల వ్యాధుల ఉన్నవారు. ఈ ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే బీమా రియంబర్స్మెంట్ సౌకర్యం కలదు అన్నారు.

ఊంజల్ సేవలో ఆకట్టుకున్న భక్తిసంగీతం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శనివారం సాయంత్రం ఊంజల్ సేవలో టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యం బృందం నిర్వహించిన భక్తి సంగీతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా 'శరణు శరణు విభీషణ', 'జయ జయ రాఘవ', 'రామచంద్రుడు ఇతడు', 'పొడగంటి మయ్యా పురుషోత్తమ', 'నారాయణ నారాయణ నీ నామమే' తదితర కీర్తనలు భక్తిభావాన్ని పంచాయి. ముందుగా ఉదయం ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు మంగళధ్వని వినిపించారు. ఆ తరువాత డా.డి.హయగ్రీవా చార్యులు ధార్మికోపన్యాసం చేశారు. సాయంత్రం భక్తిసంగీతం వీనుల విందుగా సాగింది. రాత్రి పిఎం.నాగమణి హరికథాగానం చేశారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వెంకటగారి పల్లె గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన సీతారాముల దేవాలయంలో శనివారం అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం గ్రామం ప్రజలు భారీ ఎత్తున హాజరై కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కమలాపురం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉత్త నర్సింహారెడ్డి హాజరై మాట్లాడుతూ వెంకట గారి పల్లె గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన సీతారాముల దేవాలయం లో మొట్టమొదటిసారిగా కళ్యాణాన్ని ఏర్పాటు చేయడం గ్రామంలోని మునేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినందుకు వారిని అభినందించారు. గ్రామాల్లో ఎటువంటి విభేదాలు లేకుండా కలిసిమెలిసి ఇలాంటి పండుగలు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం మునేంద్ర మాట్లాడుతూ ఇంతవరకు మా గ్రామంలో సీతారాముల కళ్యాణం జరగలేదన్నారు. ఇప్పుడు అందరు కలుసుకుని ఈ ఏడాది సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గంగకాటమరాజు కథ

శ్రీ ఏరువాకమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శ్రీ ఏరువాకమ్మ ఆవులపబ్బం (జాతర) ఉత్సవ నేపథ్యంలో శనివారం ఆలయం వద్దకు పుట్టబంగారు తేవడంతో పాటు పొంగుపాల యాగం ఘనంగా ముగిశాయి. సాయంత్రం బొల్లేవుల యుద్ధం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. అలాగే స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి వృత్తాంతానికి సంబంధించిన గంగకాటమరాజు కథను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. తాడిగొట్ల కత్తివీరప్రతాప్‌రెడ్డి, పార్వతమ్మ దంపతుల సహకారంతో ఈ కథ చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో ఘన సత్కారం లభించింది. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆవుల పబ్బం విశిష్టను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల నిర్వహణకు ఆలయ సేవా సమితి సభ్యులు శ్రమిస్తున్నారు.

నేడు వల్లూరులో బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-వల్లూరు : మండల కేంద్రమైన వల్లూరులో ఆదివారం బండలగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ అంకాలమ్మ దేవి తిరుణాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. తిరుణాల ఉత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న న్యూ కేటగిరి ఎద్దుల బండలాగుడు పోటీల్లో గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు రెండవ బహుమతి 40 వేల రూపాయలు మూడవ బహుమతి 30 వేల రూపాయలు నాలుగో బహుమతి 20వేల రూపాయలుగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఐదవ బహుమతిగా 15000 ఆరవ బహుమతిగా 10,000 రూపాయలు ఏడవ బహుమతిగా 7500 ఎనిమిదవ బహుమతిగా ఐదువేల రూపాయలు ఇవ్వనున్నట్లు వివరించారు. పోటీలో పాల్గొనదలచిన వారు తమ వివరాలను ఉదయం ఏడు గంటల లోపే కమిటీ వద్ద నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు. అదే విధంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలలో ఆది వారం చెక్కభజనతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారంతో తిరుణాల ఉత్సవాలు ముగియను న్నాయని భక్తులు ప్రజలు ఈ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు.

రామాలయాన్ని సందర్శించిన 'భూపేష్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని రంగసాయిపురం గ్రామంలో గల శ్రీరామాలయాన్ని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యుడు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి శనివారం సందర్శించి అక్కడ జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని టీడీపీ శ్రేణుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపేష్‌తో పాటు పార్టీ శ్రేణులు పవన్‌కుమార్‌రెడ్డి, రామసుబ్బా నాయుడు, సురేష్‌నాయుడు, రాజు నాయుడు, అనిల్‌కుమార్‌రెడ్డి, చిర్రాజుపల్లె మహేశ్వర్‌రెడ్డి, దండుపల్లె వరపుత్రుడు, హరి, చిలమకూరు నాగేశ్వరరెడ్డి, వల్లెపు సుధాకర్, మునికృష్ణ, ఎర్రగుంట్ల చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు అన్నీ సిద్ధం

మూడు పరీక్షా కేంద్రాలు, 451మంది విద్యార్థులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు రేపటి నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలకు మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య తెలిపారు. రేపటి నుండి ప్రారంభం అయ్యే పరీక్షలకు కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక వసతులు మంచినీరు, విద్యుత్‌తో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి తెలిపారు. తమ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 170మంది, గురుకుల పాఠశాలలో 177మంది విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 104మంది ఉన్నారని తెలిపారు. రేపటి నుండి 18వ తేది వరకు ఉదయం 9:30నుండి మధ్యాహ్నం 12:45వరకు పరీక్షలు ఉంటాయని, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తుతో పాటు 144సెక్షన్ ఉంటుందని తెలిపారు. పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ఆర్టీసి బస్సులో ఉచితం అన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది కూడ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

లోపించిన పారిశుద్ధ్యం

విశాలాంధ్ర-కొండాపురం: మండల కేంద్రమైన కొండాపురం నందు పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో చెత్త సేకరణ వాహనాల వినియోగంలో లేకపోవడంతో శాంతి నగర్, రమేష్‌రెడ్డి కాలనీ, రామసుబ్బారెడ్డి కాలనీ, తాతయ్య గుట్ట పరిసర ప్రాంతాల్లో చెత్త సేకరణ వాహనాలు ఏర్పాటుచేసి ప్రజలను అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని అధికారులను కోరారు.

కాంప్లెక్స్ పనుల తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని పాత మార్కెట్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ పనులను శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు తనిఖీ చేశారు. పనుల నాణ్యతపై వారు ఆరా తీశారు. అలాగే పనుల నిర్మాణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్ భవనాలు పటిష్టంగా ఉండాలని గుత్తేదారులకు వారు ఆదేశించారు. . అలాగే నాణ్యతలో రాజీపడే ప్రసక్తే ఉండదని వారు సూచించారు. నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడుపులోపు పూర్తి చేయాలని వారు ఆదేశించారు.

సత్యప్రసాద్‌పై దాడి హేయనీయం

విశాలాంధ్ర-వేంపల్లె: అమరావతి రాజధానిలో రైతుల సభకు హాజరైన బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యప్రసాద్‌పై దుండగులు దాడి చేయడం హేయనీయమని ఆ పార్టీ నాయకులు గాలి హరిప్రసాద్, సుష్మలు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ దుర్మార్గపు పరిపాలన సాగిస్తోందనడానికి సత్యప్రసాద్‌పై దాడి చేయడం నిదర్శనమన్నారు. ప్రజా స్వామ్యంలో సభలు, సమావేశాలల్లో పాల్గొనే హక్కు మన భారత ప్రజాస్వామ్యం కల్పించిందన్నారు. పరిపాలనతో అన్ని విధాలా అర్హత కోల్పోయిన వైసీపీకి బీజేపీ అంటే భయం పట్టుకుందన్నారు. రానోబు రోజుల్లో బీజేపీ నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతోందన్న అంశం బహుశా వైసీపీ అర్థమైందన్నారు. దీంతో ఓర్వలేని వైసీపీ నేత నందిగామ సురేష్ వారి అనుచరులతో దాడికి ఉసిగొల్పడం సిగ్గుచేటన్నారు. మున్ముందు వైసీపీ ఇలాంటి దాడులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

కారు, బైకు ఢీ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శీలంవారిపల్లె, లక్ష్మీపాలెం సమీపంలోని ప్రసాద్ రైస్ మిల్లు వద్ద శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో స్కూటర్‌ను కారు ఢీకొనడంతో స్కూటర్‌పై వెళుతున్న అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన మల్లు నరసారెడ్డి (48) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

సచివాలయ సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలి

మిథున్ రెడ్డికి వినతిపత్రం అందించి సచివాలయంఉద్యోగుల సమాఖ్య

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: గ్రామ వార్డ్ సచివాలయం లో రెండవ విడతలో నియమించబడిన సచివాలయం ఉద్యోగులకు ప్రోబషన్ డిక్లేర్ చేయాలని కోరుతూ రాజం పేట ఎంపి మిథున్ రెడ్డికి గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో వినత పత్రం అందచేశారు,ఈ సందర్భంగా గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లాడుతూ, రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొన్నా సచివాలయం సిబ్బంది అందరికి వెంటనే రెగ్యులర్ చేసి స్కేల్ వర్తింప చేసి పూర్తి స్థాయి వేతనం ఇవ్వాలని కోరారు, రెండవ నోటిఫికేషన్ లో నియమించబడిన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేల మందికి గత సంవత్సరం నవంబర్ లోనే రెగ్యులర్ చేయాల్సి ఉండగా ఇంతవరకు చేయలేదని తెలిపారు. కేవలం 15 వేలరూపాయల చాలీచాలని వేతనంతొ పని చేస్తున్నారని తెలిపారు. ఈ వేతనంతో తమ కుటంబ పోషణ భారంగా మారిందని తెలిపారు,మరియు మొదటి విడతలో నియమించబడిన దాదాపు 5 వేల మంది వివిధ కారణాలతో రెగ్యులర్ కాలేదని తెలిపారు,అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. పైసమస్యలు ప్రభుత్వం ఉన్నంతాధికారులకు చాలా సార్లు తెలియజేసినా స్పందించలేదని తెలిపారు. ప్రభుత్వం పెద్దలు స్పందించి తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమాఖ్య అన్నమయ్య జిల్లా ఉపాధక్షులు వినోద్ కుమార్ నాయకులు జబిరల్లా, రవీంద్ర నాయక్ మల్లి కార్జున, తులసి సంధ్య, నసీబ్ జాన్, సచివాలయం ఉద్యోగులు పాలొగొన్నారు.

10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి :ఎంఈవో

విశాలాంధ్ర-రామాపురం : ఏప్రిల్ 3వ తేది నుంచి 18వ తేదీ వరకు జరుగు తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు తెలిపారు. స్థానిక ఎంఆర్సిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాపురం మండల పరిధిలోని 6 జిల్లా పరిషత్ హై స్కూల్ లు 5 ప్రైవేట్ పాఠశాలలు. ఆదర్శ పాఠశాల. ఏపీ గురుకుల పాఠశాల. కస్తూర్బా బాలికల పాఠశాలలకు సంబంధించి విద్యార్థులు సుమారు 390 మంది 10వ తరగతి పరీక్షలు రాస్తున్నారని ఆయన అన్నారు. ఆదర్శ పాఠశాలలో 250 మంది విద్యార్థులకు గాను 11 మంది ఇంజ్యులేటర్లు 10 రూములలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నాడు. అలాగే కస్తూర్బా బాలికల పాఠశాలలో 140 మంది విద్యార్థులు గాను 7 మంది ఇంజ్యా లేటర్లు 6 రూములలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ చీఫ్ ఇలియాస్ అహ్మద్. డిపార్ట్మెంట్ ఆఫీసర్గా అలీ అక్బర్. కస్తూర్బా బాలికల పాఠశాలలో చీఫ్ సుజాత .డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు. ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష సమయం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12. 45 గంటల వరకు అంటే 2.45 గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఈ పరీక్షలు 6 రోజులు పాటు విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి అన్నారు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్లతో విద్యార్థులు 9 గంటలకు పరీక్ష హాల్లో ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లేఅవుట్‌లో ఉన్న స్థలాలను పరిశీలించిన ఏఐసీసీ అధికారులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని మదనపల్లి రోడ్డు మార్గంలో ఉన్న మూడవ దశలో ఉన్న లేఅవుట్ల స్థలాలను ఏఐసీసీ ఉన్నత అధికారులు పరిశీలించారు. ఈ మేరకు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైయస్సార్ ప్రభుత్వ ధ్యేయమని గత ప్రభుత్వాల కంటే కనివిని ఎరుగని రీతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న స్థలాలను కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో చిత్తూరు ప్రస్తుత అన్నమయ్య జిల్లాలోని పీలేరులో అత్యధిక శాతం జగనన్న ఇండ్ల స్థలాల కేటాయింపు జరిగిందని అన్నారు. అలాగే ఏఐసిసి లే అవుట్లను ఉన్నతాధికారులు పరిశీలించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబరు శ్రీనాథరెడ్డి,విక్టరీ వెంకట్రమణ రెడ్డి,నాగభూషణం రెడ్డి,,జయ రామచంద్ర,నిజాం,ఆది,అభిద్,ఉదయ్,మగ్బుల్ బాషా,షకీర్, నాగార్జున, షబీర్, ఏపీఐఐసీ ప్రసాద్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొన్నారు.

ఎంజె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-పీలేరు: ఎంజె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలో 13 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు పీలేరు పట్టణంలోని ఎంజె ఆర్ ఇంజనీరింగ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఒక్నాలజీ టాప్ ఆకాడమీ ఆధ్వర్యంలో మిస్టర్ సూఫిజన్ ఖాన్, హెచ్ అర్ పర్యవేక్షణ లో 125 మంది విద్యార్థులు హాజరు కాగా రాత పరీక్షలో 27 మంది అర్హత సాధించగా,గ్రూప్ డిస్కషన్ మరియు హెచ్ అర్ ఇంటర్వ్యూ లలో 13 మంది ఉద్యోగాలలో ఎంపిక అయ్యారన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎంపీ.అవినాష్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంటు డా. రెడ్డి కాసిం మరియు సత్యరాజ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులకు ముఖ్యం

విశాలాంధ్ర-కలికిరి: -విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులకు ముఖ్యమని బయాలజీ ఉపాధ్యాయ ురాలు అరుంధతి తెలిపారు. జడ్పీహెచ్ఎస్ చదివే వాండ్ల పల్లి ఇంద్రమ్మ కాలనీ స్కూల్లో పనిచేస్తున్న బయాలజీ టీచర్ ఏ. వి. అరుంధతి తమ సొంత నిధులుతో జామెంట్రీ బాక్స్ లు, ఉపాధ్యాయుడు జగన్మోహన్ 1200 రూపాయలు విలువ చేస్తే పెన్నలు పదో తరగతి విద్యార్థులకు వితరణ గా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదువుకునే పేద విద్యార్థులు ఆర్థిక స్తోమత లేక ఉన్నత చదువులు చదవలేక చదువులకు దూరం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి దాతలు ఆర్థిక సహాయం చేస్తే వారు మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు అవుతుందని, అలాంటి విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంపత్, ప్రకాష్, పదో తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

చిరుధాన్యాలపై అవగాహన కల్పించండి: ప్రాంతీయ ఉప సంచాలకులు

విశాలాంధ్ర - చెన్నూరు : చిరుధాన్యాలలో అధిక పోషకాలు ఉన్నందున వీటిని గర్భవతులు, బాలింతలు తీసుకున్నప్పుడు రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతులుగా ఉంటారని, చిరుధాన్యాలపై అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రాంతీయ ఉపసంచాలకు(ఆర్ జె డి) పద్మజ అన్నారు. చిరుధాన్యాలు- పోషణ పక్వాడలో భాగంగా శనివారం స్త్రీ భవనంలో అనేక ఏర్పాటు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చిరుధాన్యాల గురించి, అలాగే వాటి ప్రాముఖ్యత గురించిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. నేటి ఆహారం విషయంలో ప్రజలు ఫాస్ట్ ఫుడ్ అలవాట్లకు లోనవకుండా దీని ద్వారా ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా కొన్ని సార్లు ప్రాణాపాయ స్థితికి చేరుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఫుడ్స్ వద్దు- చిరుధాన్యాలు ముద్దు అని ఆమె చెప్పారు, ఎంపీడీవో సురేష్ బాబు, పిహెచ్‌సి వైద్యాధికారి వంశీకృష్ణ లు మాట్లాడుతూ,చిరుధాన్యాలలో పోషకాలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం ద్వారా గర్భవతులు రక్తహీనతకు గురి కాకుండా పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా జరుగుతుందని, అలాగే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీయస్ భాస్కర్ రెడ్డి, ఎంపీ చీర్ల సురేష్ యాదవ్ లు మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలు పోషకాహార లోపంతో ఎవరు కూడా మరణించకుండా పూర్తి ఆరోగ్యవంతంగా ఉండేందుకు అన్ని రకాల ప్రభుత్వం పోషకాహారాలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంగన్‌వాడి కేంద్రాల ద్వారా వారికి, జొన్న పిండి, రాగి పిండి, ఇవ్వడమే కాకుండా అంగన్‌వాడి కేం ద్రాలలోనే పోషకాహారం అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. చిరుధాన్యాల ద్వారా మంచి పోషకాలు లభించడమే కాకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని, కాబట్టి ప్రజలు చిరుధాన్యాల వాడకం గురించి తెలుసుకోవాలని ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి రమాదేవి, సిడిపిఓ ప్రభావతి, ఎపిఎం గంగాధర్, అంగన్‌వాడి సూపర్‌వైజర్‌లు గురమ్మ, నాగరత్నమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిట్ట నిలువునా ముంచిన వైసీపీ ప్రభుత్వం

ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులకు కుచ్చుటోపీ - ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీ చేస్తూ ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రభల్బాలు పలికిన జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. శనివారం గాలివీడు మండలంలోని వెలిగల్లు పంచాయతీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆరు లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రతి నెల 2000 నిరుద్యోగ భృతి ఇచ్చారని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాపు కార్పొరేషన్ల ద్వారా యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పించారని కొనియాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతిని రద్దు చేయడంతో పాటు ఇంతవరకు డీఎస్సీని కూడా నిర్వహించలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదోవ పడుతున్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలనని విమర్శించారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,కనీసం వీధిలైట్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యంవంటి కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో పంచాయతీ సర్పంచులు కలరని వారి అధికారాలను ఈ ప్రభుత్వం కాలరాసిందని ఎద్దువా చేశారు. గాలివీడు మండలంలో పరిశ్రమ స్థాపనకు ఎక్కువ అనుకూలత కలిగిన ప్రదేశం ఉన్నదని గత టిడిపి ప్రభుత్వ హయాంలోని వెలిగల్లు తూముకుంటలో సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. వెలిగల్లు బ్యాక్ వాటర్ వల్ల గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని కానీ గ్రామ రైతులు అందరూ గత మూడు సంవత్సరాలుగా రహదారిని నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే తీరుస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ వర్డ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,పూలికుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డి,మాజీ సర్పంచులు భద్రపనాయుడు, చిన్నపరెడ్డి,మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి,టిడిపి నాయకులు జక్రియ భాష,నూరుల్లా భాష, మల్రెడ్డి,రమణారెడ్డి, మహబూబ్ బాషా,గోపాల్ నాయక్,కృష్ణా నాయక్ పాల్గొన్నారు

విధులను బహిష్కరించిన పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు శనివారం తమ విధులను బహిష్కరించిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ కార్మిక నాయకులు మాట్లాడుతూ నెలకు పదివేలతో బతకలేకున్నాం, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి, కరోనా మూడు విడతల సమయాలలో కూడా ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు చేపట్టాం అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంచాయితీ సెక్రటరీ తో గాని, సర్పంచ్ తో గాని, తమకు ఎటువంటి విభేదాలు లేవని, తమ బాధను అర్థం చేసుకోవాలని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా పదివేల రూపాయల జీతంతోనే తమ జీవితాలను నెట్టుకొస్తున్నామని, నేడు ఒక కుటుంబం జీవించాలంటే ఈ వేతనాలు సరిపోవని, పాల ప్యాకెట్ ధర అర్థ లీటరు నేడు 37 నుంచి 40 రూపాయలకు చేరుకుందని తెలియజేశారు. తాము పారిశుద్ధ్య పనులే కాకుండా, వాటర్ లీకేజీ లో భాగంగా గుంతలు తవ్వడం, ఇతర కార్యక్రమాలలో కూడా పాలుపంచుకుంటున్నామని, ఈ విషయం స్థానిక ప్రజలకు తెలిసిందే అని అన్నారు. ఇప్పటికైనా సర్పంచు, స్థానిక అధికారులు తమపై దృష్టి సారించి నెలకు 18 వేల రూపాయలు జీతం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు దియ్యాల ప్రసాద్, గొల్లపల్లి నరసింహులు, కొండయ్య, రామయ్య, రామాంజనేయులు, పద్మ,సుశీల, వెంగమ్మ, జ్యోతి, ట్రాక్టర్ డ్రైవర్ శివయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో 5 కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. చిట్వేల్ రోడ్డులో ఉపసర్పంచి తోట శివసాయి తన సొంత విధులతో నిర్మిస్తున్న బస్ సెంటర్లను పరిశీలించారు. శివసాయి ముందుకు వచ్చి షెల్టర్ నిర్మాణం చేపట్టడంపట్ల శివసాయిని ఎమ్మెల్యే అభినందించారు. శ్రీకృష్ణ కాంప్లెక్స్ ప్రాంతంలో బస్ షెల్టర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి 50 పడకల ఆసుపత్రిని త్వరలోనే పూర్తి చేసి మెరుగైన వైద్యం అందిస్తా మన్నారు. బస్సు ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా దశలవారీగా బస్సు షెల్టర్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పనులకు స్థానికులు కూడా సహకారం అందించాలన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ప్రభుత్వ డాక్టర్ కృష్ణ చైతన్య, సిఐ ఎస్. విశ్వనాథరెడ్డి, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, పంచాయితీ సెక్రెటరీ కె.రామసుబ్బారెడ్డి, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు, రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు మానస, మండల సర్వేయర్ సుదర్శన్, ఎమ్మెల్యే పిఎస్ ఎంసి కిష్టయ్య, వైసిపి నాయకులు మందల ప్రవీణ్ కుమార్, అనంతరాజుపేట ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, రౌఫ్, శెట్టిగుంట ఎంపిటిసి షఫీ, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, జూనియర్ అసిస్టెంట్ ముప్పాల సుధీర్ కుమార్ రాజు, ఉప్పరపల్లి వైసీపీ నాయకులు అనాల చెంగల్‌రెడ్డి, స్థానిక నాయకులు దామర్ల సిద్దయ్య, కంచర్ల రమణారెడ్డి, ఇనమాల మహేష్, బి.నాగరాజు,మారెళ్ల చందు, కరీముల్లా పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని రెడ్డివారిపల్లెలో పండుగ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అజంతా రాణిల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో వేదపండితుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ రాముల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ యర్రపురెడ్డి అజయ్ రెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల(ఎంకెఆర్) ప్రిన్సిపల్ శైలజ, భగీరథ రెడ్డి దంపతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

10పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో 10వ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే గవర్నమెంట్ హైస్కూల్, సెయింట్ మేరీ హైస్కూల్, అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్, బాలికల ఉన్నత పాఠశాల, హెచ్ఎంఎం హైస్కూల్ వద్ద మొత్తం 5 పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిఐ ఎస్. విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం తమ కార్యాలయం వద్ద పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా ఉండరాదన్నారు. ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్స్,ల్యాప్ ట్యాప్ లు, ట్యాబులు,ఇయర్ ఫోన్స్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకెళ్లరాదన్నారు. జెరాక్స్,నెట్ సెంటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎవరైనా ప్రశ్నాపత్రాన్ని లీక్ చేస్తే అది ఎక్కడి నుంచి లీకైందో కనిపెట్టే ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలపై పోలీసు పెట్రోలింగ్ నిఘా ఉంటుందన్నారు. తప్పు చేసిన వారు పోలీసుల నుండి తప్పించుకోలేరన్నారు. విద్యాశాఖ అధికారులు కూడా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్లు మోహన్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

10 పరీక్షలకు సర్వం సిద్ధం :ఎంఈవో

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలో ఏప్రిల్ 3 తేదీ నుంచి 18 వరకు వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి పోతురాజు రామయ్య పేర్కొన్నారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గవర్నమెంట్ హైస్కూల్, హెచ్ఎంఎం హైస్కూల్, సెయింట్ మేరీ హైస్కూల్, అనంతరాజుపేట జడ్పీ హైస్కూల్, బాలికల ఉన్నత పాఠశాల మొత్తం 5 పబ్లిక్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు 3.15 గంటల పాటు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులను ఉదయం 8.45 నుంచి 9.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఇస్తామన్నారు. ఆలశ్యంగా వచ్చేవారిని అనుమతించమన్నారు. 5 పరీక్షా కేంద్రాలలో మొత్తం 1290 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారన్నారు. 5 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,5 మంది చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,60 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టామన్నారు. వారికి అవసరమైన ఫర్నీచర్, మంచినీటి సదుపాయంతో పాటు అత్యవసర సమయాల్లో సేవలందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఆర్టీసీ బస్సులు కూడ అందుబాటులో ఉంటాయి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పది పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-గాలివీడు: సోమవారం నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని మండల విద్యాధికారి చక్రేనాయక్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం 550 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మండల కేంద్రంలో బాలురు ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలల యందు పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించామని తెలిపారు. బాలురు ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు, బాలికలు ఉన్నత పాఠశాలలో 230 మంది,కస్తూర్బా పాఠశాలలో 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

నేడు సరస్వతి పల్లెలో ఇదేమి కర్మ కార్యక్రమం

విశాలాంధ్ర-రామాపురం : రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని రామాపురం మండలం. సరస్వతి పల్లి గ్రామంలోని హరిజనవాడ. ఉడుమువారిపల్లి. సరస్వతి పల్లి. గ్రామాల్లో ఆదివారం ఉదయం 6 గంటలకు మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు గడికోట భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు. కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

బీటెక్ విద్యార్థులకు ట్యాప్ అకాడమీ సంస్థ డ్రైవ్

విశాలాంధ్ర-మదనపల్లి: హెచ్ ఆర్ సుపియన్ ఖాన్ మరియు షాహిద్ అఫ్రిద్ ఇంటర్వ్యూ నిర్వహించి 13 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు వారికీ సంవత్స రానికి నాలుగు లక్షల రూపాయలు ప్యాకేజీ ఇవ్వబడును. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సతీష్ బాబు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు మరియు టిపిఓ మనోజ్ కుమార్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ లోకేష్ ముని కుమార్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

కన్నుల పండుగా శ్రీ రామునికి అభిషేకం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామం కస్పాలోని రామాలయంలో శనివారం సీతారామలక్ష్మణ అంజనేయ స్వాముల దేవతామూర్తులకు అభిషేకాలు మహోత్సవం నిర్వహించినట్లు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి. ఆ గ్రామ సర్పంచ్ అయోధ్యా పురం నాగభూషణ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు చేశారు. వచ్చిన భక్తులకు పంచామృత అభిషేక కార్యక్రమాన్ని అయ్యావారు గురు శేఖర శర్మ స్వామి వేద మంత్రాల మధ్య కన్నుల పండుగ నిర్వహించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు పానకం వడపప్పును ఆలయం వద్దకు వచ్చిన భక్తులందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయోధ్య పురం, నాగభూషణ్ రెడ్డి, దంపతులు సుకుమార్ రెడ్డి, ద్వారకనాథరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చరణ్ రెడ్డి, చింటూ, పవన్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, రెడ్డయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో మసీదు పనులు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరిలో ని టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏరియా నందు గల మక్కా మసీదులో వలి ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో నాలుగు 4లక్షల రూపాయలతో కాంట్రాక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. మక్కా మసీదు కు గతం లో దాతలు స్థలాన్ని ఇవ్వడం జరిగినది, మసీదు పక్కన వున్నా స్థలాన్ని యమ్ పి సొంత నిధులతో గోడలు, మరియు స్లాబ్, వేయడం వేయడం జరిగినది మసీద్ కు వచ్చే ప్రజలు మాట్లాడు యమ్ పి మిథున్ రెడ్డి ముస్లిం లకు అన్ని కార్యక్రమాలలో మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారని బావాజీ కుడా ఎంపి అప్పగించిన పనిని దగ్గర ఉండి చేయిస్తున్నారని తెలిపారు. రంజాన్ శుభ సందర్భంలో అన్ని మసీదుల పనులు కూడా శరగవేగంగా జరుగుతున్నట్లు మైనార్టీ యువ నాయకుడు వేంపల్లి బావాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

పదవతరగతి పరీక్షలకు అన్నీసిద్ధం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం లోని 9పరీక్షాకేంద్రములో (ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లపరిషత్ ఉన్నత పాఠశాల మైన్, బాలికోన్నత పాఠశాల పీలేరు,కోటపల్లి బాలురు,బాలికలు, వి.యస్ .ఎస్.సిద్ధార్థ, కాకతీయ, రేగళ్ళు, తలుపుల1510 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. పరీక్షలు ఏప్రిల్ 3వతేదీనుండి 18వతేదీవరకు జరుగుతున్నాయని, ఈ పరీక్షాకేంద్రాలను శనివారం మండల విద్యాశాఖాధికారి సందర్శించారు. ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు ఉదయం 8.30గంటలకే హాజరుకావలెనని, పరీక్షలు రోజు మార్చి రోజు మొత్తం 6 పరీక్షలు జరుగుతాయని,పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిఅయ్యాయని మండల విద్యాశాఖాధికారి యం. బాలాజీనాయక్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

విశాలాంధ్ర- రామసముద్రం: ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ అని రామసముద్రం ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు శనివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో తూర్పు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం జరిగింది ఈ వార్షికోత్సవా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సంకల్పంతో నాడు నేడు తీసుకొచ్చిందని తెలిపారు నేడు కార్పొరేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు అందుకు ఉదాహరణతూర్పు పాఠశాలలో 290 మంది విద్యార్థులు చదువుతుండడమే నని చెప్పారు. అర్హులైన ఉపాధ్యాయులు ఉత్తమ విద్యా బోధన చేస్తున్నారని తెలిపారు విద్యార్థులు ప్రాథమిక దశ నుండి క్రమశిక్షణ విద్యా బోధనలో ముందుండే విధంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కవిద్యార్థి ఇష్టపడి చదవాలని విద్యను బోధించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు మండల విద్యాశాఖ అధికారిని హేమలత మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల దీటుగా వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని అందుకు ప్రధానోపాధ్యాయురాలు హేమలత అధ్యాపకులను కొనియాడారు. ప్రధానోఉపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకు జన్మదిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలంటే ఉత్తమ విద్యార్థిగా ఎదగడమేనని సూచించారు తాను పుట్టిన గ్రామానికి సమాజానికి మంచి పేరు విద్యతోనే సాధ్యమని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి విద్యార్థులు తల్లిదండ్రులు తమ బిడ్డలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం చూసి ఆనందపడ్డారు.

సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి: ఉద్యాన శాఖ అధికారి

విశాలాంధ్ర-రామాపురం : సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే మామిడిలో మంచి అధిక దిగుబడి లభిస్తుందని ఉద్యాన ఉద్యానవన శాఖ అధికారి టీ.నాగమణి అన్నారు. మండలంలోని రాచపల్లి, హసనపురం. గ్రామాలలో శనివారం మామిడి ఆశించే నల్ల తామర పురుగు మరియు పండు ఈగ నివారణ పై రైతు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి కాయ పై చిన్న చిన్న మచ్చలు. నక్షత్రాకారపు మచ్చలు. గరుకుగా అవడం వలన, మసి లాగా ఏర్పడడం నల్ల తామర పురుగు వల్ల జరుగుతుందనీ అన్నారు. దీని నివారణకు పిప్రోనిల్ ఒక మి.లీ/లీటరు నీటికి మరియు ఎసిఫేట్ ఒక గ్రాము ఒక లీటరు నీటికి మరియు అజాడిరక్టిన్ కలిపి పిచికారి చేయాలని ఆమె వివరించారు. అలాగే నల్ల తామర పురుగుల నివారణకు తోటలో పసుపు మరియు నీలి జిగురు అట్టలను ఎకరాకు 40 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే పండు ఈగ నివారణకు మిథైల్ యుజినాల్ లింగకర్షక బుట్టలను ఎకరాకు 8 చొప్పున చెట్టుకు 5-6 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే పండు ఈగ కవర్లను కూడా ఏర్పాటు చేసుకొని మంచి నాణ్యతతో కూడిన దిగుబడిని పొందాలని సూచించారు. పండు ఈగ నివారణకు ఆకర్ష్ ఎంతః జెల్ ల్యూర్ 250 గ్రాములకి 10 మి. లీ. ఫ్రిపోనిల్ కలిపి దానిలో ఒక గ్రాము ఒక చెట్టు కొమ్మ మీద పెట్టినట్లైతే మగ, ఆడ పండు ఈగలు. ఈ జెల్ ల్యూర్‌కి ఆకర్షింపబడి చనిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు భరోసా కేంద్ర సిబ్బంది అఫ్సర్ అలి ఖాన్, వెంకట రమణ రైతులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఉద్యమాన్ని పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం: ఎఐటియుసి

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర సమితి ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా శాఖ ఉక్కు పరిరక్షణకై బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు ఇర్ల నాగేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విన్నాడాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుంటామని విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి ఏఐటియుసి పూర్తి అండదండలిస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎల్ఐసి రైల్వేలు ఓడరేవులు హైవేలు ప్రభుత్వ రంగ సంస్థల మొత్తాన్ని ప్రైవేటుపరం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలు ఈ దేశంలో బతికి బట్ట కట్టే పరిస్థితి లేదని ఆయన అన్నారు. మరోపక్క గ్యాస్ దారులు పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు విపరీతంగా పెంచుకుంటూ సామాన్య మధ్యతరగతి ప్రజల పైన భారాన్ని మోపుతా ఉన్నారని అంతేగాకుండా బడా పారిశ్రామికవేత్తలకి ఈ దేశ సంపద మొత్తాన్ని కూడా దోచిపెడుతున్నారని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాన్ ను ప్రైవేటుపరం కాకుండా ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలందరూ ఒక తాటి మీదకు వచ్చి పోరాటాన్ని చేసి బిజెపి మెడల్ ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మినీ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవీంద్ర, నాయకులు నాగ సుబ్బయ్య, చెన్నయ్య, సుబ్బారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మికంగా ఉండాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : అయ్యప్ప స్వామి మండల దీక్ష చేసే గురుస్వాములు మాలాధారణంలో కాకుండా మిగతా సమయాల్లో కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని రాయచోటికి చెందిన అయ్యప్ప స్వామి గురు స్వామి రాచవీడు అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు సుబ్బయ్య పేర్కొన్నారు. .మండల కేంద్రంలోని ధనశ్రీ క్లినిక్ నందు అయ్యప్ప స్వామి గురు స్వాములకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన రాయచోటి ప్రతిభ జూనియర్ కళాశాలలో రాయచోటి పరిధిలోని 8 మండలాల అయ్యప్ప స్వామి గురు స్వాముల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు ప్రతి ఏడాది రెండు మూడు మాసాల్లో అయ్యప్ప స్వామి దీక్ష చేపడతారని మిగిలిన కాలంలో వివిధ మతాల పీఠాధిపతులను స్వామీజీలను పిలిపించి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భగవద్గీత పారాయణం లాంటి కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. మనం చేసే పనికి బలం చేకూరుతుందని తెలియజేశారు. స్వామీజీలను పిలిపించే కార్యక్రమం తాను చేపడతానని కావున అయ్యప్ప గురుస్వామితో పాటు భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురు స్వాములు ధనుంజయ రెడ్డి, నాగరాజు, అమర ప్రసాద్, శ్రీ రంగయ్య అయ్యప్ప భక్తులు భగీరథ రెడ్డి, నాగార్జున, ప్రసాద్, రామరాజు, సహదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై మహా శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి

విశాలాంధ్ర -కమలాపురం : రామాపురం పుణ్యక్షేత్రంలో కామద ఏకాదశి సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో ఉత్తర ద్వార దర్శనం. భాగ్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ భూమిలో ఎక్కడలేని విధంగా హరిహరాదులు ఇద్దరు ఒకే వేదికపై నిత్య కళ్యాణం జరుపుకుంటున్న మండలం పరిధిలోనిరామపురం గ్రామంలో అతి పురాతనమైన ఆలయం మహా పుణ్యక్షేత్రంలో శుక్ల ఏకాదశి నాడు ఉత్తర ద్వార ప్రవేశం చేసి శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిలు, శ్రీవల్లి దేవసేన దికంద్ర సుబ్రమణ్య స్వామిలు శ్రీ సంజీవిని మౌలిక సహిత వీరాంజనేయ స్వామి దర్శించుకుంటే భక్తులకు మహాభాగ్యం కలుగుతుంది. ఇక్కడ భక్తుల నమ్మకం ప్రతి శుక్ల ఏకాదశి సాయంత్రం గరుడ వాహనంపై మహా శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని మాడవీధులలో ఉత్సవం ఘనంగా నిర్వహిస్తారు. తెల్లవారుజామునే ఆలయ నిత్య సేవకుడు సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక హోమాలు ప్రత్యేక మంగళ హారతి పూజా కార్యక్రమాలతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు అనంతరం దేవత మూత్రం దర్శించుకున్న భక్తులు స్వామివారి కల్యాణ భోజనాలు వడ్డించారు. ఆలయ పుణ్యభూమి చార్ట్ టెస్ట్ బుల్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది పట్టణం లోని మహిళా భక్తులే కాకుండా ప్రొద్దుటూరు జమ్మలమడుగు బద్వేల్ మైదుకూరుతో పాటు అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయంలోని దేవత మూర్తులను ఉత్తర ద్వారా గుండా ఆలయంలోని దేవత మూర్తులను దర్శించుకున్నారు.

క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- అన్నమాచార్యలో ఘనంగా 13వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో 13వ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా అటవీ శాఖ అధికారి వారి పీవీ సందీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో, అంకితభావం, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉంటారో వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఎంత ముఖ్యమో సెల్ఫ్ డిఫెన్స్ అంతే ముఖ్యమని, నేను సాధించగలనన్న ఆత్మవిశ్వాసం ఎంత ముఖ్యమో, సాధించేవరకు పట్టు వదలకుండా ఖచ్చితమైన క్రమశిక్షణ అంతే అవసరమన్నారు. అనంతరం అన్నమాచార్యుల విద్యా సంస్థ అధినేత చొప్ప గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడితో కూడుకున్న చదువులకు స్వస్తి చెప్పి విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని, ఆధునిక యుగంలో అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను అంది పుచ్చుకోవాలని, అధ్యాపకులు పాఠ్యపుస్తకాల ద్వారా పొందిన విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ఉపయోగించి వాటి ఫలితాలను గమనించి నైపుణ్యం పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కళాశాల వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే క్రమశిక్షణతో ఇష్టపడి కష్టపడితే జీవితాంతం సుఖంగా ఉండొచ్చు అని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన ప్రగతిని వివరిస్తూ క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ గత సంవత్సరం నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్లో ఏ గ్రేడ్ సాధించడం హర్షించదగ్గ విషయమని, ఈ సంవత్సరం ఎన్బీఏ మరియు అటానమస్ గుర్తింపు పొందే విధంగా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

డీహెచ్‌పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల హెచ్చరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అచ్చన్న హత్య వెనకాల ఉన్నత స్థాయి అధికారులు రాష్ట్రస్థాయి అధికారుల హస్తం ఉన్నందువల్ల సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కానగల మునయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా పశుసంవర్ధక శాఖ, పాలీ క్లినిక్ డి.డిగా పనిచేస్తున్న డా.సి. అచ్చన్న 2023 మార్చి 12వ తేదీన కడప నగరం, సిఎస్ఐ చర్చి వద్ద కిడ్నాప్ అయ్యి 24వ తేదీన అన్నమయ్య జిల్లా రామాపురం, గువ్వల చెరువు ఘాట్‌లో అచ్చన్న మృతదేహాన్ని అన్నమయ్య జిల్లా పోలీసులు గుర్తించడం ఇందులో పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న డాక్టర్ సుభాష్ చంద్రబోస్‌తో పాటు మరో ఇద్దరు హత్య చేసినట్లు వారే స్వయంగా వీఆర్వో వద్ద లొంగిపోయినట్లు వీఆర్వో పోలీసులకు అప్పజెప్పినట్లు పోలీసులు కోర్టు ముందు పరచడం పట్ల, పోలీసులు కోర్టులో విచారణ పిటిషన్ దాఖలు చేయకపోవడం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని, పోలీసుల విచారణ ద్వారా అసలు దోషులు రక్షించబడి కేసు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని వారు వ్యక్తం చేశారు. కడప జిల్లా పశుసంవర్ధక శాఖ, పాలీ క్లినిక్‌లో డి.డిగా పనిచేస్తున్న డా.సి అచ్చన్నను గత ఆరు మాసాలుగా తన వద్ద విధులు నిర్వహిస్తున్న ఏ.డిలు డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా.శుభాష్ చంద్రబోస్‌లు విధులు సక్రమంగా నిర్వహించకుండా తన ఆదేశాలు పాటించకుండా తిరిగి తననే ఇబ్బందులకు గురిచేస్తూ, వివక్షత చూపుతూ, మానసికంగా ఇబ్బంది పెడుతూ, బెదిరింపులకు దిగుతున్నారని, భహిరంగ ప్రకటనలు చేస్తున్నారని వీరిపై జిల్లా కలెక్టరు, ఎస్.పికి ఫిర్యాదుతో పాటు సరెండర్ చేస్తూ తీసుకున్న నిర్ణయంపై పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ తిరిగి డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్‌లను యధాస్థానాల్లో కొనసాగేందుకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు డా.సి అచ్చెన్నను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఉన్నత స్థాయి అధికారులకు, పోలీసులుకు విన్నవించినా ఫలితంలేక పోగా జిల్లా కలెక్టర్ తండ్రి ప్రసాద్ రాజుపై గతంలో ఫిర్యాదును మనసులో పెట్టుకుని డా.శ్రీధర్ లింగారెడ్డి, డా.సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా.శుభాష్ చంద్రబోస్లు ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ను విచారణ అధికారిగా నియమిస్తూ ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర హైకోర్టులో వ్రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో కోర్టు డా.సి అచ్చన్న యదాస్థానంలో అతని సేవలు కొనసాగేందుకు ఆర్డర్ మంజూరు చేసినట్లు సమాచారం. అచ్చన్న కిడ్నాప్ అయిన రెండు రోజులకు అచ్చన్నను త్రిమెన్ కమిటీ సిఫారసు మేరకు సస్పెండ్ చేసి అదేశాఖలో పనిచేస్తున్న డా.శారదమ్మను ఎఫ్ఏసి డి.డిగా నియమిస్తూ ఆదేశాలు రావడం. డా.సి.అచ్చన్న తన విధి నిర్వహణలో ఎదురయిన వివక్షత, బెదిరింపులు, మానసిక వత్తిడి, క్రిందిస్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోగా తననే ఇబ్బంది పెట్టడంపై అనేక పర్యాయాలు శాఖాపరంగా ఉన్నతస్థాయి అధికారులకు, జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినా పరిష్కరించకపోగా తననే ఇబ్బంది పెట్టినట్లు ఉన్నత స్థాయి అధికారుల వైఫల్యం స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. డా.సి అచ్చన్న 2023 మార్చి 12వ తేదిన కిడ్నాప్‌కు గురయ్యాడని తన కుమారుడు 14వ తేదీన తన తండ్రిని ఇబ్బంది పెట్టిన డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్ తో పాటు ఉన్నత స్థాయి అధికారి కలిసి కడ్నాప్ చేసి ఉండవచ్చు అని కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

చేస్తే అందులో ఉన్నతస్థాయి అధికారి పేరు తొలగిస్తేనే కేసు నమోదు చేస్తానని చెప్పి కొట్టేయించి ఫిర్యాదు తీసుకున్నట్లు, ఫిర్యాదుపై కిడ్నాప్ కేసుకు బదులు కన్పించలేదు అన్న కేసు నమోదు చేసినప్పటికీ అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించకుండా నిర్లక్ష్యం చేసిన కడప వన్ టౌన్ సిఐ నాగరాజును తక్షణం సస్పెండ్ డిమాండ్ చేశారు. కిడ్నాప్ అయిన 12రోజులకు అన్నమయ్య జిల్లా పోలీసులకు దొరికిన శవాన్ని కుటుంబ సభ్యుల పర్యవేక్షణ లేకుండానే పోస్టుమార్టం చేయడం దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో రావడం 2023 మార్చి 26వ తేదీన కడప పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతృత్వంలో ఆందోళన చేయడం వల్ల మార్చి 27వ తేదీన డా.సి అచ్చన్నను ఆదేశాఖలో పనిచేస్తున్న అనుమానితులలో ఒకరయిన డా. సుభాష్ చంద్రబోస్‌తో పాటు మరో ఇద్దరు కలిసి పక్కాప్లాన్తో చంపినట్లు వారే ఒప్పుకున్నారని జిల్లా ఎస్.పి ముద్దాయిలతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో అనుమానితులు డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సురేంద్రనాథ్ బెనర్జీ, సర్జన్ డా. శుభాష్ చంద్రబోస్లతో పాటు ఉన్నత స్థాయి అధికారుల పాత్ర, జిల్లా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవుతుంది. కేసులో రాజకీయ వత్తిళ్ళకు అధికారులు అసలు దోషులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. కావున పోలీసు అధికారులతో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అందుకోసం ఈనెల 8వ తేదీన కడప అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేయాలని అప్పటికి స్పందించకపోతే నిరవధిక రాష్ట్రవ్యాప్త పోరాటానికి సమాయత్తం కానున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, అవ్వారు మల్లికార్జున, జేవి రమణ, సంగటి మనోహర్, అంబేద్కర్ మిషన్ మరియు ప్రముఖ న్యాయవాది సంపత్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమూరి బాలదాసు, కొండా సుబ్బయ్య, సిపిఎం పార్టీ నాయకులు అన్వేష్, ఓబులేష్ . రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రసాద్, దళిత మిత్రా సంఘం కైపు రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ వెటర్నరీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ, పవన్, బీఎస్పీ గుర్రప్ప, హేతువాద సంఘం నాయకులు సిఆర్‌వి ప్రసాద్, ఆర్‌సిపి ప్రసాద్, తస్లీమా, ఎమ్మార్పీఎస్ నాయకులు మత్తయ్య వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిన్న సుబ్బయ్య యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీ శ్రీనివాసులు లోక్ సత్తా పార్టీ శ్రీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జకరయ్య, ఎస్‌ఏ సత్తార్, అయ్యవారయ్య, జర్నలిస్టు ఆంజనేయులు, పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీ వెంకటేశ్వర్లు, షేక్ అమీన్ పీర్, ఐటీడీపీ నాయకులు దేవా, సిపిఐ జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, పి.చంద్రశేఖర్, బాదుల్లా, గంగాసురేష్, దస్తగిరి, పడిగే వెంకటరమణ, పెంచలయ్య, బాబు, బ్రహ్మం, నాగేశ్వరరావు, విద్యార్థి నాయకులు వలరాజు ఎస్కే మోహిద్దీన్, జయన్న, పకీరప్ప కొండయ్య పాల్గొన్నారు.

హత్య కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

వివాహం చేసుకోమని ఒత్తిడి చెయ్యడంతోనే పథకం ప్రకారమే హత్య -అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుని అరెస్ట్

విశాలాంధ్ర-సిద్దవటం : తనను వివాహం చేసుకోమని ఒత్తిడి చెయ్యడంతోనే రాటాల జ్యోత్స్నను (31) పథకం ప్రకారమే హత్య చేసినట్లు నిందితుడు వాకపల్లి సంతోష్ కుమార్ అంగీకరించినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం హత్య కేసు వివరాలను ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు వెల్లడించారు. ఆయన కథనం మేరకు వివరాలిలావున్నాయి. వాకపల్లి సంతోష్ కుమార్ అనునతనికి ఫేస్బుక్ ద్వారా రాటాల జ్యోత్స్న అను వివాహితను పరిచయం ఏర్పడిందన్నారు. పరిచయం ఏర్పడినప్పటి నుంచి వారు సోషల్ మీడియా ద్వారా చాటింగ్ చేసుకుంటూ అప్పుడప్పుడు ఫోన్ కాల్స్ మాట్లాడుకునేవారన్నారు. ఒకరినొకరు ప్రేమించుకునే వారని ఆమె అతన్ని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ ఉండేదన్నారు. అందుకు అతను ఆమెను చంపడము మేలనుకున్నాడన్నారు. అతను ముందుగా వేసుకున్న పథకము ప్రకారం ఆమెను కడపకు రప్పించి తన స్కూటీలో ఎక్కించుకుని తీసుకొని అతని ఇంటికి వెళ్లి తెల్లవారుజామున సుమారు 3 నుండి 4 గంటల సమయంలో ఒక్కసారిగా నిద్రపోతున్న ఆమె మెడకు మంచానికి అల్లే నవార్ తాడును బలంగా ఆమె గొంతుకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపాడన్నారు. మృతురాలిని ఒక తెల్లని సూపర్ సంచిలో పెట్టి మరల దానిపై దుప్పటితో కట్టుకుని తన స్కూటీలో తీసుకెళ్లి అతని ఇంటికి దగ్గరలో ఉన్న పాడుబడిన బావిలో పడేశారన్నారు. మార్చి 8వ తేదీన తన మేనకోడలు రాటాల జ్యోత్స్న కనబడుట లేదని చంద్రమౌళి ఫిర్యాదు మేరకు సిద్దవటం పోలీసు స్టేషన్ నందు ఉమన్ మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా మార్చి 25వ తేదీ సిద్దవటం మండలంలోని చాముండేశ్వరిపేట సమీపంలోని సెయింట్ ఆంథోని స్కూల్ ప్రక్కన ఉన్న పాడుబడిన గిలకబావిలో గుర్తు తెలియని ఆడ

శవము ఉందని సమాచారం రావడంతో ఆమె బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు మృతురాలి మేనమామ శవాన్ని చూసి గుర్తుపట్టారన్నారు. దీంతో మిస్సింగ్ కేసును మర్డర్ కేసుగా ఆల్టర్ చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. పోలీసుల సమిష్టి కృషి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై తులసి నాగ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు, పోలీసులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ప్రశంస

పోలీసుల సమిష్టి కృషి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని 24 గంటలు శ్రమించి అరెస్ట్ చేసి హత్య కేసును చేదించడంలో ప్రత్యేకంగా చొరవ చూపిన కడప సబ్ డివిజన్ అధికారి బి. వెంకట శివారెడ్డి, ఒంటిమిట్ట సీఐ ఆర్. పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పి. తులసి నాగ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్-338, 1104, పోలీసు కానిస్టేబుళ్లు -887,2524, 2717, 2712 మరియు హోం గార్డ్ -125 లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

నిరుద్యోగులను నిట్ట నిలువునా ముంచిన వైసీపీ ప్రభుత్వం

ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులకు కుచ్చుటోపీ - ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీ చేస్తూ ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని ప్రభల్బాలు పలికిన జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. శనివారం గాలివీడు మండలంలోని వెలిగల్లు పంచాయతీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆరు లక్షల మంది నిరుద్యోగ యువతకు ప్రతి నెల 2000 నిరుద్యోగ భృతి ఇచ్చారని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాపు కార్పొరేషన్ల ద్వారా యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పించారని కొనియాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతిని రద్దు చేయడంతో పాటు ఇంతవరకు డీఎస్సీని కూడా నిర్వహించలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదోవ పడుతున్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలనని విమర్శించారు. గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,కనీసం వీధిలైట్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యంవంటి కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో పంచాయతీ సర్పంచులు కలరని వారి అధికారాలను ఈ ప్రభుత్వం కాలరాసిందని ఎద్దువా చేశారు. గాలివీడు మండలంలో పరిశ్రమ

స్థాపనకు ఎక్కువ అనుకూలత కలిగిన ప్రదేశం ఉన్నదని గత టీడిపి ప్రభుత్వ హయాంలోని వెలిగల్లు తూముకుంటలో సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేశామని గుర్తుకుచేశారు. వెలిగల్లు బ్యాక్ వాటర్ వల్ల గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని కానీ గ్రామ రైతులు అందరూ గత మూడు సంవత్సరాలుగా రహదారిని నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే తీరుస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,పూలికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ సర్పం చులు భద్రపనాయుడు, చిన్నపరెడ్డి,మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి, టిడిపి నాయకులు జక్రియ భాష,నూరుల్లా భాష, మర్రెడ్డి,రమణారెడ్డి, మహబూబ్ బాషా,గోపాల్ నాయక్,కృష్ణా నాయక్ పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-కలికిరి: -మండలంలోని గుట్ట పాలెం పంచాయితీ కే బర్నేపల్లిలో సీతారాములు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని సోమవారం కే బర్నేపల్లిలో యందు అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మధ్య హోమం నిర్వహించి , మేళతాళాలతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7:00 నుండి చుట్టుపక్కల ప్రజలు, అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం వరకు రామకోటి నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కృపకు పాత్రుల అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనులారావిందాం గావించారు.

ఇసుక పల్లిలో ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఇసుకపల్లి గ్రామంలో శనివారంతో శ్రీరామనవమి ఉత్సవాలు, వసంతోత్సవంతో వైభవంగా ముగిశాయి. శ్రీ సీతారామ సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్లు ట్రాక్టర్లో ఊరేగుతూ ప్రజలకు, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకొని తీర్థప్రసాదాలను అందుకున్నారు. మహిళలు, యువతులు, బాలికలు, ప్రజలు ఒకరిపై ఒకరు కుంకాలు, వసంతాలు చల్లుకొని కోలాటం ఆడుతూ అందరిని అలరింప చేశారు. ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులపై హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె: భూ వివాదంలో ఓ చేనేత కార్మికుని పై ప్రత్యర్థులు కొడవలితో నరికి హత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన శనివారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితుడి పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మట్లి వారి పల్లి పంచాయతీ రామి గాని పల్లి కి చెందిన బయ్యారెడ్డి56 గతంలో మదనపల్లిలోని నీరు గట్టు వారి పల్లెలో ఉంటూ చేనేత కార్మికులుగా జీవనం సాగించేవాడు. ప్రస్తుత తరుణంలో అతనికి ధరలు పెరిగాయని కూలి మగ్గాలతో గిట్టుబాటు లేక తిరిగి స్వగ్రామానికి ఏడాది క్రితం వచ్చేసాడు. ఇంట్లోనే మగ్గాలు నేర్చుకుంటూ వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఊరికి సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలంలో భయ్యా రెడ్డి శనివారం కంచి వేస్తుండగా ప్రత్యర్థి వర్గానికి చెందిన వెంకటరమణారెడ్డి, రామ్మూర్తి తదితరులు కొడవలతో చేనేత కార్మికుని పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. కుటుంబ సభ్యులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి ఘటనపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేడు ఎస్సై తెలిపారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి: కుటుంబ కలహాలతో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం రాత్రి నిమ్మనపల్లి మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ సోమానుపల్లికి చెందిన సుధాకర్ కుమారుడు నవీన్ 25 భార్య గాయత్రితో గొడవపడి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధ్యతని 108 వాహనంలో చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించిన కోలుకోకపోవడంతో డాక్టర్ల సలహా మేరకు వెంటనే తిరుపతి రొయ్య ఆసుపత్రికి తరలించారు. ఘటన పై నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధ మహిళ తీవ్రంగా గాయపడ్డ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి కురబలకోట మండలంలో జరిగింది. ఘటనపై ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు.. పెద్దమండెం మండలం ఎల్లుట్ల గొల్లపల్లికి చెందిన పుల్ల పెద్దప్ప భార్య రెడ్డమ్మ 62 గత కొంతకాలం క్రితం మతిస్థిమితం కోల్పోయింది. ఈ క్రమంలో మదనపల్లిలో ఉన్న తన ఇద్దరి కుమార్తెలను చూడటానికి శుక్రవారం రాత్రి స్వగ్రామం నుంచి మదనపల్లికి వచ్చే క్రమంలో అంగలలో బస్సు దిగింది. ఎటు వెళ్లాలో దిక్కు తెలియక ఆమె అర్ధరాత్రి వరకు అక్కడే ఉండిపోయింది. రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఆమెను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకుంది. స్థానికులు గుర్తించి బాధితురాలని చికిత్స నిమిత్తం 108 వాహనములో మదనపల్లి జిల్లా అస్పత్రికి తరలించారు. పెద్దమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. అయితే ఆమెకు అటెండర్లు ఎవరూ లేకపోవడంతో అత్యవసర విభాగంలోనే చికిత్సలు అందించగా ఆమె ప్రాణపాయం నుంచి కోలుకొని మాట్లాడి తన అడ్రస్ వివరాలను తెలిపింది. ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసులు సమాచారాన్ని ముదివేడు పోలీసులకు పెద్దమండెం పోలీసులకు తెలియజేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చలివేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: -వేసవి తప్పనికి అన్ని వయసుల వారు విల విల లాడుతూ ఉన్నవేళ,దాహంతో ఉన్న ప్రతి ఒక్కరికి దాహం తీర్చాలని తపనతో కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్ కుమార్ రెడ్డి కలికిరి పట్టణం టీబీ రోడ్ లో చలివేంద్రం ప్రారంభించారు,వేసవి తాపం రోజు రోజుకు ఇలా పెరుగుతూ ఉండటం తో ప్రతి రోజు మినరల్ వాటర్ శుభ్రత తో మైంటైన్ చేస్తామని సర్పంచ్ తెలిపారు రాబోవు కొద్దీ రోజులలో మరి కొన్ని చలివెంద్రాలు కలికిరి పట్టణంలో పెట్టబోతున్నామని ఆయన తెలిపారు, బయట ప్రాంతాల నుండి వచ్చే వారు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వాడుకోవాలని ఆయన కోరారు,ఇటీవల నీళ్ల బొటల్ కొనాలన్న పది రూపాయలు వేచించాల్సిన సమయంలో ఇలా అందుబాటులో చల్లటి నీటి చలి వెంద్రాలు పెట్టడం చాలా ఆనంద దాయకం అని ప్రజలు హర్షించారు ఈ కార్యక్రమం లో కలికిరి సచివాలయం సెకరయెట్రీ విజయంద్ర, మేస్త్రి, మురళి పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లిలో ఓ దళిత యువతని వేధింపులకు గురిచేసిన యువకులపై రెండవ పట్టణ పోలీసులు శనివారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు.. మదనపల్లి సిటీఎం రోడ్డు బాపూజీ పార్క్ వద్ద కాపురం ఉంటున్న వాసుదేవ అనురాధనా కుమార్తె ఈ బిందుప్రియ 22 భర్తను వదిలేసి ఇంటిపట్టునే ఉంటుంది. ఈ క్రమంలో ఆమెను అమ్మ చెరువు మెట్టకు చెందిన ఓ యువకుడు పెళ్లి చేసుకోవాలని నివేదించడంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనపై టూటౌన్ పోలీసులు బాధ్యునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.